www.prepp.in
prepp
Your Personal Exams Guide



CS (Main) Exam, 2014
C–DRN–N–L–VFMB

# TELUGU

## PAPER—II

## ( LITERATURE )

Time Allowed : Three Hours

Maximum Marks : 250

## QUESTION PAPER SPECIFIC INSTRUCTIONS

**Please read each of the following instructions carefully before attempting questions**

There are EIGHT questions divided in two Sections.

Candidate has to attempt FIVE questions in all.

Question Nos. **1** and **5** are compulsory and out of the remaining, THREE are to be attempted choosing at least ONE question from each Sections.

The number of marks carried by a question/part is indicated against it.

Answers must be written in TELUGU (Telugu script).

Word limit in questions, wherever specified, should be adhered to.

Attempts of questions shall be counted in chronological order. Unless struck off, attempt of a question shall be counted even if attempted partly. Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

## SECTION—A

**1.** ఈ క్రింది పద్యభాగాలను సూచించిన విధంగా వ్యాఖ్యానించండి: 10×5=50

(a) క్రింది పద్యాన్ని ఔచిత్య సౌందర్య దృష్టితో విశ్లేషించండి:

అనిమేషకాంతయున్ నవలతాంత విభూషణ లీల నల్లన
ల్లన వనకేళి లాలన విలాస గతింజనుదెంచి ముందటన్
గనియె మహామౌని ప్రవరుఁ గౌశికుఁ గౌశిక చిత్తభీతిసం
జనన మహాతపశ్చరణ సంయత చిత్తు నిరస్త చిత్తజున్

(b) క్రింది పద్యాన్ని మనస్తత్వ దృష్టితో వివేచించండి:

పగయుడఁ గించు టెంతయు శుభం బదిలెస్స; యుడంగునే పగం
బగఁ పగగొన్న మార్కొనక పల్కక యుండగ వచ్చునే? కడుం
దెగ మొదలెత్తి పోవఁ బగ దీర్పఁగ వచ్చినఁ గ్రౌర్యమొందు; నే
మి గతిఁ దలంచినంబగకు మేలిమి లేమి ధ్రువంబుగేశవా!

(c) క్రింది పద్యంలోని ధ్వనిని, చమత్కారాన్ని వివరించండి:

ధర్మ విఘాత మిద్దర నీ వొనర్చిన
మూడు లోకంబులు మ్రోసెనపుడె
జనకుని కూఁతు నిచ్చను బెండ్లియాడంగ
నరనాథ కోటులు నవ్విరపుడె
పుణ్య జనంబులఁ బోర బాధింపంగ
సురలద్భుతము నొంది చూచిరపుడె
సంతతాశ్రిత విభీషణు రాజుఁ జేయంగ
నల రవీందులు సాక్షి నిలిచిరపుడె
మంచి నడవడి నడచినా వెంచి చూడఁ
గీర్తిగల మూర్తివే యిట్టివార్తలరయ
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్య భావ,
హత విమత జీవ, శ్రీకాకుళాంధ్రదేవ!

(d) క్రింది పద్యాన్ని సౌందర్య కళాదృష్టితో విశ్లేషించండి:

తోరంపుఁ జనుదోయి త్రుళ్ళింతల నిడంగ
దగు చోట్లు గుద్దంటఁ ద్రవ్వి త్రవ్వి;
ప్రేఁగైన పిఱుఁదు బల్విడిఁ జలింపంగను
వడి నిట్టునట్టును నడచి నడచి;
యడుసు తుంపురు చెక్కుటద్దంబులను బర్వ,
మళ్ళకు మడవలు మార్చి మార్చి;

www.prepp.in

నడుము లేఁదీవియ నకనకల్ గుడువ, నిం
వునఁ దగు మోవులు మోసి మోసి;
చిఱు చెమటఁ జేర్పు వింత క్రొమ్మెఱుఁగు తోడఁ
గొమరు మేనొప్ప, సొరెకుఁ గొప్పు కదల,
నేమిటికి నైన దామున్న యేగి యేగి
యెల్లమనులు నొసర్పె నింపెనక మెసగ

(e) క్రింది పద్యాన్ని కవితా నిర్మాణ దృష్టితో విశ్లేషించండి:

ధవళాక్షులను మాట తథ్యంబు గావింపఁ
డెలుపెక్కి కన్నులు తేటలయ్యె
నీలకుంతలలని నెగడిన యా మాట
నిలుపంగ నెఱులపై నలుపు నూపె
గురు కుచలను మాట సరవి భాషింపంగఁ
దోరమై కుచముల నీరువట్టె
మంజు భాషిణులను మాట దప్పక యుండ
మెలతల పలుకులు మృదువులయ్యెఁ
గామిను లటంచు నిక్కమై కాంతలందు
మీఱి మేలైన రుచులపైఁ గోరికయ్యె
నవతి పోరనఁ దమలోన సారె సారె
కోకి లింతలు బెట్టు చిట్టుములు బుట్టె

**2.** (a) దుష్యంత చరిత్రలో నన్నయ చేసిన వినూత్న కల్పనలను వివరించండి. 20

(b) పాండవుల రాయబారిగా శ్రీకృష్ణుడినే ఎంపిక చేయడాన్ని వివేచించండి. 20

(c) 'అందరూ విధికి లోబడిన వారే' - దుష్యంత చరిత్ర మాధారంగా విశ్లేషించండి. 10

**3.** (a) శ్రీనాథుడి విలక్షణ సృష్టి - గుణనిధి అను అంశాన్ని సమీక్షించండి. 20

(b) సుగాత్రి గుణశీలములను విశ్లేషించండి. 20

(c) కళాపూర్ణోదయ నామ సార్థక్యాన్ని వివరించండి. 10

**4.** (a) శతక వాఙ్మయంలో ఆంధ్ర నాయక శతకానికున్న స్థానాన్ని వివరించండి. 20

(b) మొల్ల రామాయణం బాలకాండలో కనబడుతున్న మహిళా దృక్పథాన్ని సమీక్షించండి. 20

(c) పురుషోత్తమ కవి కవితా పాటవాన్ని విశ్లేషించండి. 10

www.prepp.in

Your Personal Exams Guide

## SECTION—B

**5.** క్రింది కవితా భాగాలను సూచించిన రీతిలో విశ్లేషించండి: 10×5=50

(a) క్రింది కవితా పంక్తులను చారిత్రక, కళాత్మక దృష్టితో వివేచించండి.

నిప్పులఁ జూడమన్నీ లుత్కల ప్రౌఢ
పాత్రులు బురుజుల పైని లేరు
ఈటెలఁ గ్రుమ్మ శౌర్యేందిరా పుంమూర్తు
లైన రెడ్డీ కోటపైన లేరు
గుండెలు కత్తులఁ గ్రుమ్మరాయల రాచ
యేనిక గున్న లీపైన లే
అడుగడుగునకు బ్రాణమాహుతి గొనగద్యాః
స్థాన రక్షక భటులైన లేరు
ఓసి పొగ మబ్బులార! రండోసి రండు,
మీకు మాకిష్టమే యిష్టమాక లేక
తిరుగవచ్చు రాజులు కొల్వు తీర్చు చోట,
నరుగవచ్చు రాకన్నెలున్నట్టి చోట

(b) క్రింది కవితా పంక్తులను బట్టి కవి కవితా ధోరణిని విశ్లేషించండి:

సౌరభము లేల చిమ్ము పుష్పవ్రజంబు?
చంద్రికల నేల వెదజల్లు చందమామ?
ఏల సలిలంబు పారు? గాడ్పేల విసరు?
ఏల నా హృదయంబు ప్రేమించు నిన్ను?
మావిగున్న కొమ్మను మధుమాస వేళ
పల్లవము మెక్కి కోయిల పాడుటేల?
పరుల తనియించుటకొ? తన బాగు కొరకొ?
గాన మొనరింప బ్రతుకు గడపబోకో?

(c) క్రింది కవితా పంక్తుల్లోని అంతరార్థాన్ని అభ్యుదయ సాహిత్య దృష్టితో వివరించండి :

కుక్కపిల్లా, అగ్గిపుల్లా, సబ్బుబిళ్లా
హీనంగా చూడకుదేన్నీ
కవితామయమేనోయ్ అన్నీ!
రొట్టెముక్కా, అరటితొక్కా, బల్లచెక్కా
నీ వైపే చూస్తూ ఉంటాయ్
తమ లోతు కనుక్కోమంటాయ్!

www.prepp.in

తలుపు గొళ్ళెం, హారతి పళ్ళెం, గుర్రపు కళ్ళెం
కాదేదీ కవితకనర్హం
ఔనౌను శిల్పమనర్ఘం!
ఉండాలోయ్ కవితావేశం!
కానీవోయ్ రస నిర్దేశం!
దొరకదటోయ్ శోభాలేశం!
కళ్ళంటూ ఉంటే చూసి,
వాక్కుంటే వ్రాసీ!
ప్రపంచమొక పద్మవ్యూహం
కవిత్వమొక తీరని దాహం

(d) క్రింది కవితా పంక్తులను <u>సామాజిక దృష్టితో</u> విశ్లేషించండి :

హృదయము లేని లోకము సుమీ యిది మూపుల
పశ్చిమంబుగా
నుదయము తూర్పుగా నడచుచుండు సనాతన ధర్మ
ధేనువుల్
పిదికిన పాలు పేదకు లభింపవు శ్రీగలవాని యాజ్ఞలో
చెదవి గదల్ప జాల రరవింద భవ ప్రముఖామృతాంధసుల్

(e) క్రింది కవితా పంక్తుల్లోని <u>అలంకార వైచిత్రిని</u> వివరించండి:

ఆమె వెన్నెలయౌనో? వెన్నెల
ఆమెయో? యన కానుపించెను
కాదు; వెన్నెల తరుణివేషము
కట్టెనో యనగా స్ఫురించెను
ఆమె నల్లడ లాలకించెను
అమరగానము సాగుచుండెను
ఆమె యెదురుగ చూపుదించెను
అమృత రూపము వెల్గుచుండెను
పరవశుండగు రాజు వెన్నెల
తరగలంబడి తేలిపోయెను
పరవశుండగు రాజు బృందా
పరిసరమ్ముల నిల్చిపోయెను.

**6.** (a) గురజాడ కథల్లోని ఆధునికతను విశ్లేషించండి. 20

(b) శారద లేఖల్లోని సంఘసంస్కరణ దృష్టిని సమీక్షించండి. 20

(c) 'మెటిల్డా' - ఏ సమస్యను చిత్రీకరిస్తుందో వివరించండి. 10

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

7. (a) భావకవిత్వానికి లక్ష్యప్రాయమైన రచన – కృష్ణపక్షం అన్న వాదనను సమీక్షించండి. 20

(b) మహాప్రస్థానంలోని శ్రామికవర్గ దృక్పథాన్ని వివరించండి. 20

(c) భావకవితా ధోరణులను కృష్ణపక్ష మాధారంగా వివరించండి. 10

8. (a) ఆత్రేయ నాటక రచన ప్రతిభను ఎన్.జి.వో. నాటకం ఆధారంగా వివేచించండి. 20

(b) మనోవిశ్లేషణాత్మక నవలగా అల్పజీవిని సమీక్షించండి. 20

(c) అవ్యక్త మానసిక స్థితికి ప్రతిబింబము అల్పజీవి – చర్చించండి. 10

★ ★ ★